జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 15 | జులై | 2025 ◆ పేజీలు : 5



## వన మహోత్సవ విజయవంతానికి పటిష్ట కార్యాచరణ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రభుత్వ గురుకులాల్లో శుచి, శుభ్రత పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ
- రెవెన్యూ, అటవీ భూముల సమస్యలు సమన్వయంతో పరిష్కరించాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** వన మహోత్సవం విజయవంతానికి ప్రణాళిక చేసి, పటిష్ట కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి రెవెన్యూ, అటవీ భూములు, వన మహోత్సవం, ప్రభుత్వ గురుకులాల్లో శుచి, శుభ్రతపై రెవెన్యూ, అటవీ,

మిగతా 2 లో...

## మహిళలు ఆర్థికంగా ఎదిగి...
# ఆత్మగౌరవంతో జీవించాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



- రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- 6,632 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు
- చింతకాని మండలంలో పర్యటించి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని, చింతకాని మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం.

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం చింతకానిలో పర్యటించి రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు,లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, చింతకాని మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ

మిగతా 2 లో...



## నిబంధనల ప్రకారం రెవెన్యూ వ్యవస్థలో విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- భూ భారతి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి
- ప్రజాప్రతినిధుల ద్వారా అందే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి
- నిర్ణీత ధరల కంటే అధికంగా వసూలు చేసే మీసేవ కేంద్రాల పట్ల కఠినంగా ఉండాలి



- అభివృద్ధి పనుల పెండింగ్ భూ సేకరణ వేగంగా పూర్తి చేయాలి
- రెవెన్యూ శాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

2 లో...

## మానవత్వం చాటుకున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- కూసుమంచి మండలం ధర్మతండాకు చెందిన పేదింటి బిడ్డ అత్యవసర చికిత్స కోసం దగ్గరుండి హాస్పిటల్ లో చేర్పించిన రామసహాయం
- గతంలో మంత్రి పొంగులేటితో కలిసి ఆ కుటుంబానికి పరామర్శ.. మంత్రి సూచనలతో హైదరాబాద్ లో సత్వర చికిత్సకు చర్యలు



**పాలేరు జూలై14 ప్రజా జ్యోతి:** గిరిజన తండాకు చెందిన ఓ పేదింటి బిడ్డకు అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు హైదరాబాద్ లోని కార్పొరేట్ హాస్పిటల్ లో

మిగతా 2 లో...

## మానవత్వం చాటుకున్న ఖమ్మం ఎంపీ

(మొదటి పేజీ తరువాయి...)

దగ్గరుండి చేర్పించి, వైద్య సిబ్బందికి సూచనలు చేసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈనెల మూడో తేదీన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కూసుమంచి మండలం ధర్మ తండా పర్యటనకు వెళ్ళినప్పుడు మంచంలో అచేతన స్థితిలో ఉన్న సింధు పరిస్థితిని కళ్లారా చూసి మంత్రి, ఎంపీ స్పందించారు. ఈమె తండ్రి ఇటీవల చనిపోవడం, వైద్యం చేయించేందుకు ఆర్థిక స్థోమత లేదని తల్లి గోడు వెల్లబోసుకోగా దగ్గరుండి చికిత్స చేయిస్తామని ఆరోజు మంత్రి పొంగులేటి అభయమిచ్చిన విషయం విధితమే. ఈ క్రమంలో సోమవారం.ఎంపీ రఘురాం రెడ్డి స్వయంగా వెళ్లి హైదరాబాద్ లోని కేర్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు, చికిత్స చేయించారు. న్యూరో సర్జన్ డాక్టర్ భవానీ ప్రసాద్, ఇతర వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. తదుపరి వైద్యంపై సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. కావాల్సిన మందులు కూడా ఇప్పించి, ఆర్థిక సాయం అందించి ధైర్యంగా ఉండాలని బాధితురాలి కుటుంబ సభ్యులకు సూచించారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులు. ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ విజయవంతానికి పటిష్ట కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి...)

గురుకులాల ప్రాంతీయ అధికారులతో సోమవారం సమీక్షించారు.జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలాల వారిగా 10 ఎకరాలకు తక్కువ కాకుండా బ్లాకుల గుర్తింపు చేయాలన్నారు. అటవీ యేతర భూముల్లో మియావాకి తరహాలో మొక్కలు నాటి ప్రకృతి వనాల ఏర్పాటు చేయాలన్నారు. నాటిన మొక్కల సంరక్షణ కు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలనిఅన్నారు. స్థలాల గుర్తింపు చేసి, పిట్టింగ్,ప్లాంటింగ్ కి ప్రణాళిక చేయాలన్నారు. జూలై ఆఖరి వారంలోగా బ్లాకుల్లో ప్లాటింగ్ పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఇప్పటికే 7 మండలాల్లో గుర్తించిన బ్లాకుల్లో ఏ తరహా మొక్కలు నాటాలి,వాటరింగ్, వాచ్ అండ్ వార్డ్ తదితర అన్ని ఏర్పాట్లకు ప్రణాళికాబద్ధంగా అటవీ,పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. రహదారుల కిరువైపుల బుష్ క్లియరెన్స్, పిట్టింగ్ చేపట్టి, రహదారుల కిరువైపుల పచ్చదనం పెంపొందించాలన్నారు.శుచి, శుభ్రమైన ఆహారం పిల్లలకు అందించేలా చూడాలన్నారు. తహసీల్దార్ లు వారి పరిధిలోని ప్రభుత్వ గురుకులాల సందర్శన వారానికి ఒక సారైనా చేపట్టి, పరిసరాలు, కిచెన్, వంటలు ఎలా జరుగుతున్నాయి తనిఖీలు చేయాలని, పిల్లలతో భోజనం చేయాలని, పిల్లలకు, సిబ్బందికి శుచి, శుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. టేస్ట్ కమిటీ, ఫుడ్ కమిటీ, హైజిన్ కమిటీ, హెల్త్ కమిటీ, స్టూడెంట్ కమిటీ లు క్రియాశీలకంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, అటవీ భూముల పరిస్థితిపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.అటవీ, రెవెన్యూ భూముల వివాదాలు జాయింట్ సర్వే తో ఇరు శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలి. మండలాల నుండి సమాచారం సంబంధిత తహసీల్దార్ ల నుండి రావాలని అన్నారు. ఏ సంఘటన జరిగిన అది వెంటనే తహసీల్దార్ లు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఆర్డీవోలు నర్సింహారావు, వివిధ శాఖల ఆర్సీవోలు, రాజేందర్ గౌడ్,అదనపు డిఆర్డీవోశిరీష, జిల్లాలోని ఫారెస్ట్ రేంజ్ అధికారులు,తహసీల్దార్లు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ...

# ఆత్మగౌరవంతో జీవించాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇండ్లు లేని నిరుపేదలు ఉండటానికి వీలు లేదని, ప్రభుత్వ సహకారంతో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టిందని అన్నారు.గత పాలకుల హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఇండ్లులేక భయాందోళనలతో గడిపిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు.గ్రామ పెద్దలను పిలిచి వారి సమక్షంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని అన్నారు. రాజకీయాల కతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటుకు మంజూరు చేసుకున్నామని, మహిళల కోసం 6 వేల 632 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వం పునరుద్ధరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు.జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, మధిర నియోజకవర్గంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 2 మెగా వాట్ల ప్లాంట్ ఉత్పత్తి ఒప్పందం చేశామని అన్నారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు కోసం రైతులు భూమి ఇవ్వడానికి ముందుకు వస్తే ప్రతి సంవత్సరం 35 వేల రూపాయలు లీజు ఇస్తామని చెప్పారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేసేలా పరిశ్రమ పార్కులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని,అదే విధంగా ఎం.ఎస్.ఎం. ఈ పార్కులు ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.బహుళ సార్థక ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య మాట్లాడుతూ అందుకున్న విజయం అందరికి పంచుద్దాం అనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే 2024–25 సంవత్సరంలో 6 వేల కోట్లు అధికంగా రుణాలు తీసుకున్నా రని అన్నారు. ప్రతి గ్రూప్ కు 5 లక్షల వరకు వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు.ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆరోగ్యంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు.మహిళా సంఘాల సభ్యులు,సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. మధిర నియోజకవర్గంలో 4 వేల 800 పైగా ఉన్న మహిళా సంఘాలకు 9 కోట్ల 80 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.చింతకాని మండలంలో ఎంపికైన 539 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నేడు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వెంటనే గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన నుంచి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందుతుందని, ఇసుక కూడా ఉచితంగా కేటాయిస్తామని అన్నారు.కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి డిప్యూటీ సీఎం ప్రవేశ పెట్టారని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో డిప్యూటీ సీఎం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.అనంతరం మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయగా,అందులో చింతకాని మండలం 964 మంది సభ్యులకు ఒక కోటి 22 లక్షలు,బోనకల్ మండలం 853 మంది సభ్యులకు 95 లక్షలు, ముదిగొండ మండలం 1088 మంది సభ్యులకు ఒక కోటి 42 లక్షలు, ఎర్రుపాలెం మండలం 918 మంది సభ్యులకు ఒక కోటి 33 లక్షలు, మధిర మండలం 767అని సభ్యులకు ఒక కోటి రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందుకున్నారు.మధిర నియోజకవర్గానికి చెందిన 40 మంది స్వయం సహాయక సభ్యులకు చెందిన లోన్ భీమా 36 లక్షల 21 వేల వంద రూపాయల చెక్కును, బోనకల్ మండలం లబ్ధిదారునికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి,హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్,చింతకాని మండల ఎంపీడీఓ సి.హెచ్.శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు,ఏ.పి.ఎం.లు,మహిళలు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం రెవెన్యూ వ్యవస్థలో విధులు నిర్వహించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** నిబంధనల ప్రకారం రెవెన్యూ వ్యవస్థలో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సోమవారం సాయంత్రం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని తహసిల్దార్, ఇతర రెవెన్యూ కార్యాలయాల్లో క్లీన్ వర్కింగ్ ఎన్విరాన్మెంట్ మెయింటైన్ చేయాలని అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకోవాలని, కార్యాలయ ప్రాంగణంలో ఎటువంటి దళారులకు ఆస్కారం ఇవ్వవద్దని, ప్రజల నుంచి నేరుగా సమస్యలపై దరఖాస్తులు తీసుకుని నిర్దిష్ట సమయంలో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ వ్యవస్థపై నమ్మకంతో ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి అనేక సర్వీసులను క్షేత్రస్థాయిలో అందించేలా నిబంధనలను రూపొందించిందని అన్నారు. ప్రతి మండలంలో భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.మండలాలకు జిల్లా కలెక్టరేట్,మంత్రులు, పార్లమెంటు సభ్యులు ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత కల్పించి పరిష్కరించాలని అన్నారు. ప్రజా ప్రతినిధి ఒక దరఖాస్తు పంపినప్పుడు దానిపై తప్పనిసరిగా మనం జవాబు చెప్పాలని, నిబంధనల ప్రకారం చేయలేని పక్షంలో కూడా ఆ అంశాన్ని వివరించాలని కలెక్టర్ తెలిపారు.మండలంలో మీసేవా ఆపరేటర్లను పూర్తి స్థాయిలో తహసిల్దార్ పర్యవేక్షించాలని, నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేసినట్లు తెలిస్తే లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు.పెండింగ్ మీ సేవా దరఖాస్తులను ఎప్పటికప్పుడు సిటిజన్ చార్టర్ ప్రకారం సకాలంలో పరిష్కరించాలని అన్నారు.కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు కూడా సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూడాలని అన్నారు. కోర్టు కేసుల్లో స్పష్టమైన కౌంటర్లు దాఖలు చేయాలని, లీగల్ సెల్ తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.నీటి పారుదల ప్రాజెక్టు, రైల్వే లైన్,ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, మున్నేరు రిటైనింగ్ వాల్, తదితర అభివృద్ధి పనుల పెండింగ్ భూ సేకరణ వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలకు ఉపయోగపడే ప్రాజెక్టులను కొంత మంది కోసం నిలిపి వేయడానికి వీలు లేదని,భూమి నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తరపున తగిన పరిహారం అందిస్తామని, భూ సేకరణ ఆలస్యం అవుతున్న కొద్ది ప్రాజెక్టు కాస్ట్ గణనీయంగా పెరుగుతోందని అన్నారు. మన పరిధి మేరకు అత్యధికంగా పరిహారం నిర్వాసితులకు అందేలా చూడాలని, భూ సేకరణ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి వద్ద పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేస్తే ఆగస్టు 15 నాటికి ప్రాజెక్టు సిద్ధం అవుతుందని,97 శాతం రోడ్డు నిర్మాణ పనులు జరిగాయని, మిగిలిన పనులకు భూ సేకరణ పూర్తి చేసి ప్రజలకు త్వరగా రోడ్డు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత కల్పించిందని,పనులు,భూ సేకరణ సమాంతరంగా జరగాలని అన్నారు.భూ భారతి దరఖాస్తులలో వేగంగా పరిష్కారం చేసేందుకు అవకాశం ఉన్న దరఖాస్తులకు ప్రాదాన్యత ఇచ్చి ముందుగా పరిశీలించాలని అన్నారు. సక్సెషన్ కేసులను ఫాలో అప్ చేసి వివాదాలు లేకపోతే పరిష్కరించాలని అన్నారు.విపత్తుల సమయంలో ముందుగానే సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. విపత్తుల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పక్కా ప్రణాళిక ఉండాలని, రిలీఫ్ సెంటర్ లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం జరగకుండా మనమంతా పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు,రాజేందర్ గౌడ్,తహసిల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సత్వర పరిష్కారం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల జారీ
- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కట్టుబడి ఉంది
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- టి యు డబ్ల్యు జే టీజేఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి కి వినతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆది నారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు,తదితర సమస్యలను యూనియన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అంశం చాలా ప్రాముఖ్యమైనదని, ఈ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని,రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే (టీజేఎఫ్) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్,వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్ టి వి ఉదయ్,టి.ఎస్.చక్రవర్తి , సీనియర్ నాయకులు రామ్ శెట్టి విజేత,మందుల ఉపేందర్,హరీష్,శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు ముత్యాల రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రీష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు మూల జీవన్ రెడ్డి, మెట్రోవెంక ట రెడ్డి, పాన కాలరావు,అంతోటి శ్రీనివాస్,వెంకటకృష్ణ,మోహన్,గోవిందు,వంగూరి ఈ శ్వరి, తిరుప తిరావు, వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, ఆర్ టి వి.శేఖర్ ,ఎస్.యాదగిరి,డి.సాయి సీకే న్యూస్ ఉపేందర్, పులి శ్రీను,పెంటి వెంక టేశ ్వర్లు, ఈ స ంప ల్లి వెంక టేశ ్వర్లు, అ ప్పారావు, శ్రీధ ర్, వే ణుగోపాల్, పి. వి. సునీల్, స తీష్సాయి కార్తీక్, గ ణేష్, మురళి, క ళ్యాణ్, నున్న నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం సరైనది కాదు..

- మల్లన్నపై దాడిని ఖండించిన రామకోటమరాజు..



**తల్లాడ, జులై 14 (ప్రజా జ్యోతి న్యూస్):** సమాజంలో పేద, బడుగు బలహీన, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం అనునిత్యం పాటు పడుతున్న తీన్మార్ మల్లన్న పై, ఆయన మీడియా సంస్థపై దాడి చేయడం తీవ్ర అభ్యంతరకరమని, ఆక్షేపణీయమని మలిదశ ఉద్యమ నాయకులు, బిసి సంఘం జిల్లా నాయకులు డి. రామకోటమరాజు ఖండించారు. తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని ఆయన ఖండిస్తూ సోమవారంపత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూ న్యూస్ కార్యాలయాన్ని ధ్వంసం చేయటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రజలను జాగృతం చేయటం, చైతన్యపరచటం ఏమాత్రం ఇష్టం లేని వారే ఈ దాడికి పాల్పడ్డారని, ప్రజాస్వామ్యం లో ఇలాంటివి వాంఛనీయం కాదని స్పష్టం చేశారు. ఈ దాడిని ప్రజాస్వామిక వాదులు, బుద్ధి జీవులు ఖండించాలని, ఇటువంటి ఘటనలు జరగకుండా తక్షణమే వారిని అరెస్టు చేసి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి.



**నేలకొండపల్లి, జూలై 14ప్రజాజ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండలం లోని అప్పలనరసింహాపురం ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన సాయి మాధవ్,లీలా లు బ్యాగ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..ప్రభుత్వ " పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందని అన్నారు. ప్రవేట్ కు దీటుగా ఫలితాలు అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు బాగు కోసం స్థానికులు సహాయ సహకారాలు అందించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రవేట్ పాఠశాలల కన్నా... ప్రభుత్వ పాఠశాలలే మిన్న. అనే నినాదాం ను ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. 50 మంది విద్యార్థులకు బ్యాగ్ లు అందించిన దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెనికె జానకిరామయ్య, మాజీ సర్పంచ్ మన్నె నగేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.ఎన్.వీ.ఎల్.భవాని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ లూర్థుమేరీ, గ్రామ పెద్దలు బందెల ప్రసాద్, వీరబాబు, శ్రీనివాసరావు, శేషయ్య, భాస్కరావు, గోవిందరావు, ఉపాధ్యాయులు కిషన్ నాయక్, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.సింగరేణి మండలం గుడితండా గ్రామానికి చెందిన కొత్తూరి వీరమ్మ తనకు స్వాతంత్ర్య సమరయోధుల కోటాలో ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం జెడ్పీ కాలనీకు చెందిన సరికొండ జానకీ రామరాజు తమ ఇంటి నెంబర్ పై వేరే వారి పేరు వస్తున్నదని, తమ ఇంటి నెంబర్ పైన తమ పేరు వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సింగరేణి మండలం చీమల పాడు గ్రామానికి చెందిన పాటి అనంత రాములు సర్వే నెంబర్ 154/2 నందు గల భూమి పూర్తి సర్వే చేసి తన పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం వైఎస్సార్ కాలనీకు చెందిన బి.ప్రవళిక డబుల్ బెడ్ రూమ్ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మధిర మండలం సిరిపురం గ్రామ ఎస్సీ కాలనీ వాసులు స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని, ఇక్కడ అక్రమంగా రేకుల షెడ్డు వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మధిరకు రాస్తూ వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ప్రజావాణిలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే.శ్రీనివాస రావు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జేసికి ఎల్ హెచ్ పీ ఎస్ వినతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ సోమవారం జాయింట్ కలెక్టర్ కు లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి (ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన చాలా కేసులు నిర్వీర్యం చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రేరేపిత కేసులు మాత్రం రిమాండ్ వరకు పోతున్నాయని తెలిపారు.అసలైన పేద వర్గాల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఫాల్స్ కేసులుగా పోలీసు అధికారులు తేల్చిపడేస్తున్నారని ,విమర్శలు ,ఆరోపణలు వస్తున్నాయని వీటిపై దృష్టి సారించి , తగిన న్యాయం చేకూర్చాలని కోరారు. అదేవిధంగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన తరహాలోనే వాటిని రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించి ,తండాల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసి , ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.యుద్ధ ప్రతి పాదికపై ఈ అంశాలపై దృష్టి సారించి , చర్యలు చేపట్టాలని సూచించారు.వినతిపత్రం సమర్పించిన బృందంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు రవీందర్ ,శ్రీనివాస్ ,నాగేందర్ ,రమేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా మత్స్యకారుల సంఘం.

- 6గురి బాధిత కుటుంబాలకు 54వేలు పంపిణి.



**సత్తుపల్లి జూలై14(ప్రజా జ్యోతి).** మత్స్యశాఖ సహకార సంఘం బేతుపల్లి,గంగారం సభ్యులతో కలిసి అందరూ ఒక ఐక్యతతో బాధిత కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు సోమవారం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత మూడు సంవత్సరాల నుంచి మత్స్య శాఖలో ఎవరు చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 9వేల రూపాయల చొప్పున సొంతగా డబ్బులు వేసుకొని ఒక కుటుంబానికి ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఆ సంఘంలో పనిచేసే ఆరుగురు చనిపోవడంతో అందరూ కలిసి బాధ్యత కుటుంబాన్ని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు 9వేల రూపాయలను అందజేశారు. ఆరు కుటుంబాలకు 54 వేల రూపాయలను అందజేశారు. ఇలాంటి నిర్ణయం తీసుకున్న వారి గురించి మత్స్య శాఖ అధికారులు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,గంగారం గ్రామ పెద్దలు మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) పలువురు మత్స్యకార సహకార సంఘాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సొసైటీ అధ్యక్షులు వూకే కన్నారావు,కాకా రామచంద్రరావు, కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ వూకే చలమారావు, మాజీ డైరెక్టర్ సోయం కోటేశ్వరరావు, సోయం వెంకటేశ్వరరావు సవలం నాగరాజు, వూకే విజయరావు, వూకే వినయ్, పొట్ట శ్రీను, వూకే సింగరాజు, వూకే సత్యనారాయణ, వాడే మల్లేశ్వరరావు, వాడే. రాజా, సోరెం మహేశ్వరరావు, సోయం గోవిందరావు, వూకే. శివకృష్ణ, కావేటి అప్పారావు, పాలెపు శ్రీను,వూకే రమేష్ బాధిత కుటుంబాలు ఉన్నారు.

# మరో రూపంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలు

- భారతదేశ వ్యవసాయంపై కార్పొరేట్ కన్ను.
- భారత్ పై విధిస్తున్న సుంకాలు పై నోరు మెదపని మోడీ.
- రైతులందరం కలి సికట్టుగా ఉద్యమిద్దాం.
- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్.



పాలేరు జూలై14 ప్రజా జ్యోతి: కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకు వచ్చిందని, 13 నెలలపాటు లక్షలాది మందితో నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ చేసిన రైతు ఉద్యమాలకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసిందని, మళ్లీ అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ అవే నల్ల చట్టాలను మరో రూపంలో అమలు చేసేందుకు పూనుకొంటుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరిని రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని జీళ్ల చెరువు, కేశవపురం ధర్మ తండా గ్రామాల్లోని రైతు లతో ఏర్పాటు చేసిన తెలంగాణ రైతు సంఘం గ్రామ మహ సభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రస్తుతం 58% రైతులు వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్నారని, దేశంలో సన్నా, చిన్న కారు రైతులే అధికమని, ఇలాంటి రైతులను దెబ్బతీసేందుకే కేంద్ర ప్రభుత్వం విదేశాల్లో పండించే పంటలను మనదేశంలోకి దిగుమతి జీరో టాక్స్ తో అనుమతిస్తుందని, మన దేశంలో పండించే పంటలను మాత్రం విదేశాలకు ఎగుమతి చేస్తే పన్నులు చెల్లించాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదే పదే నొక్కి చెప్తున్నా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం దానికి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని, దీని అర్థం మన దేశంలో వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పే ప్రయత్నంలోనే భాగమయాన్ని విమర్శించారు. ఇదే గనక అమలయితే దేశంలోనే వ్యవసాయ రంగం పూర్తిగా నాశనం అవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాలలో వ్యవసాయం చేసే రైతులకు ఆయా దేశ ప్రభుత్వాలు 65% పైనే సబ్సిడీలు అందజేస్తున్నాయని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు మాత్రం వ్యవసాయాన్ని దివాళించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శిం చారు. భారతదేశ వ్యవసాయంపై కార్పొరేట్ శక్తుల కన్ను పడిందని, దేశంలో రైతులు వ్యవసాయం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ రూపంలో రైతులకు ప్రోత్సాహకాలను గత ప్రభుత్వాలు అందించేవని, ప్రస్తుతం మోడీ ప్రభుత్వం లో వ్యవసాయాన్ని సర్వనాశనం చేసే విధంగా నల్ల చట్టాలను తీసుకొస్తూ రైతులకు ఇస్తున్న సబ్సిడీలు కూడా పూర్తిగా ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, రైతులు ఆర్థిక పరిస్థితి మంచి లేక రోజురోజుకు దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, ఇవన్నీ ప్రభుత్వాలు చేస్తున్న హత్యలే అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మరో రూపంలో నల్ల చట్టాలను తీసుకొస్తే మాత్రం రైతులందరూ ఐక్యంగా కలిసి ఉద్యమాలు చేపట్టి, ఐక్యంగా కలిసికట్టుగా ముందుకెళ్లి ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. మడిపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, గోపి జానకి రాములు, నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### తెలంగాణ రైతు సంఘంనూతన గ్రామ కమిటీ ఎన్నిక.

గ్రామ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు ఇంటూరి పండరి, కార్యదర్శి డి .రవి, సహాయ కార్యదర్శి జె.వెంకన్న, సభ్యులు రాధాకృష్ణ, బెల్లం నాగేశ్వరరావు, బి. లక్ష్మణ్, సురేష్, బెల్లం వెంకటేశ్వర్లు, సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## ప్రాంగణ నియామకాలలో 41 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : భారతదేశం ప్రపంచ దేశాలకు మేధావులను అందించే కర్మాగారం అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రముఖ సంస్థ టెక్ స్కై సోమవారం తమ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఎంపిక పరీక్షల్లో తమ విద్యార్థులు అసమాన ప్రతిభను కనబరచి 41 మంది ఐ.టి. రిక్రూటర్స్ మరియు బెంచ్ సేల్స్ రిక్రూటర్స్ గా ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అమెరికా వంటి దేశాలకు నిపుణులను ఎగుమతి చేయటంలో తమ వంతు గా కృషి చేస్తున్న టెక్ స్కై సంస్థలో తమ విద్యార్థులు వారధిగా నిలవటం తమపై మరింత బాధ్యతను పెంచిందని వారు అభిప్రాయపడ్డారు. వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట కమ్యూనికేషన్ టెస్ట్లో 64 మంది ఎంపిక అవ్వగా, చివరి హెచ్.ఆర్.రౌండ్లో 41 మంది అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 3 నెలల పాటు శిక్షణలో భాగంగా 2.20 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం 3 లక్షల పై చిలుకు వార్షిక ఆదాయం పొందుతారని వారు తెలిపారు. ఎంపికైన వారిలో యమ్.బి.ఎ. కు చెందిన 9 మంది విద్యార్థులు కాగా మిగిలిన 32 మంది వివిధ విభాగాలకు చెందిన బి.టెక్. విద్యార్థులు ఉన్నారని వారు తెలిపారు. ఖమ్మం ఐ.టి. హబ్లో గత కొన్ని సంవత్సరాలుగా నడపబడుతున్న టెక్ స్కై సంస్థ లో తమ కళాశాల విద్యార్థులు ఎంపిక అవ్వడం, హైదరాబాద్ కు పోటీగా ఎదుగుతున్న ఖమ్మం లో తమ కళాశాల విద్యార్థులు తమకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకోవడం హర్షణీయమని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు. అమెరికా కేంద్రంగా కలిగి హైదరాబాద్, ఖమ్మం మరియు రాష్ట్రంలో శాఖలు కలిగి ఐటి మరియు నాన్ ఐటి సేవలు అందిస్తున్న టెక్ స్కై తమ కళాశాలను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఎంపికైన విద్యార్థులు యమ్.యన్.సి. సంస్థలకు దీటుగా సేవలను అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టెక్ స్కై సీనియర్ హెచ్.ఆర్. యస్.రవితేజ, హెచ్.ఆర్. యస్. దుర్గా ప్రసాద్, ఇమిగ్రేషన్ స్పెషలిస్ట్ టి. నరేష్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఖమ్మం కొత్త బస్టాండ్ సమీపం లో 30 కేజీ ల ఎండు గంజాయి పట్టివేత



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : సోమవారం ఉదయం 11 గంటల కు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఏ ఈ ఎస్ కె తిరుపతి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై సిహెచ్ శ్రీ హరి రావు, సిబ్బంది కలిసి ఖమ్మం కొత్త బస్టాండ్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా నూతన బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన రెండు తెల్లటి ప్లాస్టిక్ సంచులను పరిశీలించి చూడగా అందులో 30 కేజీ ల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి కి సంబంధించిన వ్యక్తుల కోసం పరిసరాలలో గాలించగా ఎవరు కనిపించలేదు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని ఖమ్మం– వన్ టౌన్ ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది. ఇట్టి తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్స్ కరీం, బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, విజయ్, హనుమంతరావు, వీరబాబు, స్వరూప, ఉపేందర్ పాల్గొన్నారు. ఏదైనా గంజాయి కి సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని, మీ వివరాలు గోప్యం గా ఉంచబడతాయని ఎస్సై తెలియజేశారు.

## జీళ్ళచెరువులో ముమ్మరంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్ర అంజయ్య



పాలేరు జులై 14 ప్రజా జ్యోతి: కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంజూరు చేసిన విద్యుత్ స్తంభాలను గ్రామంలో విద్యుత్ శాఖాధికారులతో కలిసి నిర్మాణం చేశారు. మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యుత్ శాఖ ఏడీఈ కోక్యా నాయక్ ఆధ్వర్యంలో జీళ్ళచెరువు గ్రామంలో 80కిపైగా విద్యుత్ పోల్స్ ను ఆయా వీదుల్లో నిర్మాణం చేశారు. లూజ్ పోల్స్, నివాస గృహాలకు సౌకర్యార్థం విద్యుత్ పోల్స్ ను నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్య ఉండకూడదనే మంచి ఆలోచనతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలను వేల కోట్ల రూపాయలను వ్యచ్చించి మంజూరు చేశారని, అందులో భాగంగానే జీళ్ళచెరువు గ్రామానికి నూతన పోల్స్ మంజూరు చేశారని తెలిపారు. ఎప్పుడు కనివిని ఎరుగని రీతిలో జీళ్ళచెరువు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను అత్యధికంగా ఏర్పాటు చేసు కున్నామని, ఆ క్రెడిట్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి దక్కుతుందన్నారు. జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ, ప్రజల తరుపునా మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్, లైన్ ఇన్ స్పెక్టర్ సురేష్, లైన్ మెన్ కమలాకర్, కాంగ్రెస్ నాయకులు తమ్మరబోయిన లక్ష్మయ్య, అయితగాని నాగేశ్వరరావు, కాసాని వెంకన్న, కొండా శ్రీనివాస్ రావు తదితరులు హాజరైయ్యారు.

## ఆత్మీయ భరోసాకు ఈజీఎస్ లింక్ వద్దు.

- కొండెబోయిన నాగేశ్వరరావు.




కారేపల్లి, జూలై 14, ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయకూలీలకు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఈజీఎస్ పనితో సంబంధం పెట్టవద్దని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి భరత్ నగర్ కాలనీలో వ్యవసాయకూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా భూమిలేని పేదలందరికి రూ.12వేలు అందించాలన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, వారి పేర్లను గోప్యంగా ఉంచటంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2500 అమలుకు నోచుకోవటం లేదన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉపాధి పని దినాలు 200 రోజులు కల్పిస్తూ రోజు కూలి రూ.600 చెల్లించాలని కోరారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు ఇల్లంగి పిచ్చయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, ముఠామేస్త్రి తొగరు ఉప్పమ్మ, సోమందుల నిర్మల, కోపుల సుజాత, రాయల రాంబాయి, తొగరు సుజాత, తొగరు రోశమ్మ, అనంతగిరి హైమ, తులసిమొగ్గ శ్రీరాములు, బేతమల్ల ఎల్లయ్య, కృష్ణ, సాంబ, జనార్ధన, చంద్రకళ తదితరుల పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే కరెంట్... వ్యవసాయం...

- కృష్ణ నదీ నీటిని సమృద్ధిగా విని యోగానికి చర్యలు
- డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క
- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. పొంగులేటి
- కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసిన డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి. శ్రీనివాసరెడ్డి







**పాలేరు జూలై14 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ అంటేనే కరెంట్. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ.. కాంగ్రెస్ అంటేనే బహుళార్ధక ప్రాజెక్టులు అని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. కృష్ణా నది నీటిని తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వినియోగించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. డిప్యూటీ సి.ఎం, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, కూసుమంచి మండలంలో సోమవారం పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా సాగు నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు విలేఖర్లతో మాట్లాడుతూ నాగార్జున సాగర్ జోన్ 2, పాలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగునీరు నేడు విడుదల చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం, విద్యుత్, బహుళ సార్థక ప్రాజెక్టులకు మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన అసంబద్ధ చర్యల కారణంగా మనకు నష్టం వాటిల్లిందని, కృష్ణ, గోదావరి నదులలో మన వాటా సాధన, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద రాయలసీమ నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు జోన్ 1, 2 ప్రాంతాలు ఇబ్బందులకు గురి అవుతాయని పదే పదే అప్పటిలో చెప్పినప్పటికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఏపి ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 11 టిఎంసీల నీరు తరలించేందుకు నిలువ ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం సహకరించిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. కృష్ణ నది పై పెండింగ్ ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా,కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి ఎస్.ఎల్.బీ.సీ. వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు నూతనంగా నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మిస్తుందని, కృష్ణా నదిలో వీలైనంత మేరకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ఏడాది వచ్చిన భారీ వరదల కారణంగా పాలేరు లోని నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూ.టి) ప్రమాదానికి గురైందని, దీనిని 14 కోట్ల 20 లక్షల రూపాయలతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి పునరుద్ధరణ చేశామని అన్నారు. రైతులకు సాగునీరు అందించడంతో పాటు రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి అందించామని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ, 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 18 నెలల కాలంలో 17 వేల 500 కోట్ల విద్యుత్ సబ్సిడీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ , రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, మన రాష్ట్రం అన్నపూర్ణగా, విత్తన భాండాగారంగా తయారు చేయడం జరిగిందని, 65 శాతం ఆధారపడిన వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. పొంగులేటి

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అందుకుగాను అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న 2 లక్షల 53 వేల ఎకరాల నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశామని అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, నాగార్జునసాగర్ ప్రధాన కాలువ, అనేక యూ.టి. లు కొట్టుకు పోయాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ చేశామని తెలిపారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని, క్రమ పద్ధతిలో 5 రోజులలో పూర్తి సామర్థ్యంతో నీటి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో కృష్ణ బేసిన్ లో కర్ణాటక, మహా రాష్ట్రలలో కురుస్తున్న కుంభవృష్టి వర్షాలతో ముందుగా శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో 15 రోజులు ముందుగానే వరద ప్రవాహాలు వచ్చాయని తెలిపారు. రైతును రాజు చేసేందుకు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఒకే విడతలో రైతు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే ప్రజా ప్రభుత్వం ఆ సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల విడుదల చేసిందని అన్నారు. వరి పంటను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాళ్ కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఇఎం.వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం





**కారేపల్లి, జూలై 14,ప్రజా జ్యోతి :** దసరా సందర్భంగా పెద్ద ఎత్తున జరిగే సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం పాటను ఈనెల 17వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు తెలిపారు.
సోమవారం వారు కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో మాట్లాడుతూ దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి జాతరలో కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్మకాలు, లడ్డు పులిహోర అమ్మకాలు, పుట్నాలు, పేలాలు అమ్మకాలు, కొబ్బరిచిప్పలు ప్రోగుకు, మిఠాయిలు అమ్మకాలు, ఐస్ అమ్మకాలకు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజుల పాటు కాలపరిమతి గాను వేలంలో పాల్గొని వారు ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గనాలన్నారు. హెచ్చుపా టదారులకు లైసెన్స్ హక్కులు కల్పించటం జరుగుతుందన్నారు. బహిరంగ వేలం ను ఆలయ ప్రాంగణంలో 17వ తేది ఉదయం 11 గంటలకు దేవదాయశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించటం జరుగుతుందన్నారు.

# ఘనంగా సంతాప సభ హాజరైన టిడిపి శ్రేణులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్ సంస్మరణ సభ పాలేరు ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిటిడి బోర్డ్ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి పాల్గొని ప్రసంగించి ఘననివాళులు అర్పించారు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కాపా క్రిష్ణమోహన్, టిడిపి హరిక్రిష్ణ, హాజరై సానబోయిన శ్రీనివాస్ గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అతిథులు జిల్లా నేతలు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ ఆది నుంచి పార్టీని అంటిపెట్టుకొని రూరల్ మండలంలో తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా తిరుగులేని సేవలందించారని అంతేకాక తెలంగాణ రాష్ట్ర కమిటీ లో పనిచేశారని నిత్యం ప్రజలలో ఉంటూ పార్టీని బలోపేతం చేయడంలో తనదైన కృషి చేశారని వారి గురించి టీడీపీ నేతలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్షుడు మందపల్లి కోటి, పలసం వెంకటేశ్వర్లు, కోపుల్ల నాగేశ్వరావు, ఆర్కెట్ల కొండల్ రావు, నల్లమాస మల్లయ్య, నామ ప్రసాద్, నరాటి బాలక్రిష్ణ, కొలిశెట్టి భిక్షం, మల్లెంపాటి అప్పారావు, కేతినేని హరీష్, గడిపూడి వెంకటేశ్వర్లు, పెనుగొండ ఉపేందర్, గుత్త సీతయ్య, పాలడుగు క్రిష్ణప్రసాద్ ,చంద్ర రవి, నాగార్జున శ్రీనివాస్, వాసిరెడ్డి భాస్కరరావు, దోమందుల సామేల్, మల్లాది హనుమంతరావు, రావట్ల సత్యనారాయణ, నల్లమోతు సత్య నారాయణ, నల్లమల రంజిత్, జేమ్స్, అనిల్, రవి, గడిపల్లి మురళి, తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజని, కామ అనిత, మంగమ్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# మండేపూడిని పరామర్శించిన తెదేపా అధికార ప్రతినిధులు.



**కారేపల్లి,జులై 14,ప్రజా జ్యోతి:** సింగరేణి మండలానికి చెందినతెలుగుదేశం పార్టీ నాయకులు మండేపూడి శ్రీనివాసరావుని సోమవారం ఆయన నివాసంలో తెదేపా అధికార ప్రతినిధులు పరామర్శించారు. ఇటీవల అనారోగ్య కారణాలతో హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు నర్సిరెడ్డి, రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు హరికృష్ణ, ఖమ్మం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ రామనాథన్, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కాపా కృష్ణ మోహన్, గుత్తా సీతయ్య, హనుమంతరావు, పూర్ణచంద్రరావు వీరితోపాటు గంగారబోయిన శ్రీనివాసరావు, మారబోయిన రాము, సక్రు, నరేష్, లావణ్య, ఝాన్సీలు మండేపూడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించమన్నారు.